సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శనివారం 27 జనవరి 2024

# 75వ గణతంత్ర దినోత్సవం





## పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిజిల్లా అభివృాఎద్ధికి అందరూ వునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృాఎతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న కార్యక్రమాలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాల పై వివిధ శాఖలు స్టాల్స్ ను ఏర్పాటు చేసాయి. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి కె .ప్రభాకర్ రావు, జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, అదనవు ఎస్పి అశోక్, ఎస్పీ, అధనవు కలెక్టర్ల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీస్ అధికారులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాకలెక్టర్ ప్రసంగం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు, స్వాతంత్ర సమరయోధులకు, న్యాయ మూర్తులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయులకు జిల్లా యంత్రాంగం తరవున నా హృాఎదయపూర్వక శుభాకాంక్షలు.

వివరాలు 3లో

## విద్య, వ్యాపారపరంగా... జోగిపేటను అభివృద్ధి చేస్తా..!

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర



అందోల్ మేజర్ న్యూస్ : గతంలో ఏ విధంగా జోగిపేట వ్యాపార పరంగా ముందుండేనో... అదే తరహాలో జోగిపేట ను విద్యా వ్యాపార పరంగా అభివృాఎద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జోగిపేట పట్టణంలోని రైతు బజార్, ఎన్టీఆర్ స్టేడియం గ్రౌండ్ ను పరిశీలించారు. ఎన్టీఆర్ గ్రౌండ్ లో నిరుపయోగంగా ఉన్న షాటిల్ కోర్టు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్టేడియం ఆవరణలో ఉన్న ఇండోర్, షటిల్ స్టేడియంలో పరిశీలించారు. తక్షణమే వీటిని వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న రైతు బజార్ పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో పాండు, కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, రేఖా ప్రవీణ్, హరికృాఎష్ణ గౌడ్, కోరబోయిన నాని, రంగ సురేష్, నాయకులు ప్రదీప్ గౌడ్, శరత్ బాబు, చిట్యాల మధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో... పరిశ్రమల సహకారం అభినందనీయం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పరిశ్రమల సహకారం అభినందనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామ పరిధిలోని జిఎంఆర్ కాలనీలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ

వివరాలు 3లో

## జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ నయిమొద్దీన్



జిన్నారం మేజర్ న్యూస్:75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక సీఐ నయీముద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల ప్రిన్సిపల్ స్మిత భోగరాజు తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వివరాలు 3లో

## స్వాతంత్ర్య సమర యోధులకు... వందనం, అభివందనం

- ప్రజలందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.
- బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం.
- దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి.

వివరాలు 8లో



## టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



- ఘనవూర్ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆకుల రవి
- ఆరు గారంటీ స్కీములకు ఆకర్షితులై చేరికలు

తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ మిద్దింటి పుష్ప నవీన్, ఉప సర్పంచ్ ఆకుల రవి లతో పాటు ఘనపూర్ గ్రామానికి చెందిన పలువురు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా ఘనాపూర్ సర్పంచ్ పుష్ప నవీన్, ఉప సర్పంచ్ ఆకుల రవి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని కాంగ్రెస్ పార్టీతోనే అభివృాఎద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, బజారు సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్, సాకలి భాగయ్య, ఎడెల్లి మహేష్, పెండెం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 27
జనవరి 2024

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- తహసిల్దార్ ఆఫీస్ లో జెండా ఆవిష్కరించిన తహసిల్దార్ కె సురేఖ
- మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో మధుసూదన్ పాల్గొన్న కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్



కోహెడ మేజర్ న్యూస్:సిద్దిపేట జిల్లా కోహెడ లో 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురేఖ,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మధుసూదన్ జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వారి చిత్రపటాలకు పూలమాలవేసి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మధుసూదన్ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం ఎంతగానో కృఎషి చేసిన స్వాతంత్ర సమరయోధులందరినీ స్మరించుకుంటూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంద ధర్మయ్య, బిజెపి పార్టీ కార్యాలయంలో ఖమ్మం వెంకటేశం జండా ఎగరవేశారు, గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాల వద్ద, వివిధ కుల సంఘాల భవనాల ముందు, వివిధ స్వచ్ఛంద సంస్థ భవనాల ముందు జండా ఎగరవేసి ఘనంగా 75 గణతంత్ర వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తడుకల రాజిరెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమారస్వామి ఉపాధ్యక్షులు కోనే శేఖర్ కురుమ ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశం ఎంపీటీసీ వేముల శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖదీర్,మాజీ రైతు బంధు కోఆర్డినేటర్ పి రాజేశ్వరరావు, అగ్రికల్చర్ ఏవో భోగేశ్వర్,ఏ ఈ మజీద్, ఎంపీ ఓ సురేష్,డిటి రాజిరెడ్డి,డాక్టర్ నిమ్రా,మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు జాలిగంశంకర్ ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన : సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి వెంకటయ్య.



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్ : భూంపల్లి అక్బర్ పేట మండలంలో సర్పంచ్ బక్కిభాగ్యలక్ష్మి-వెంకటయ్య 75 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి మరియు మహాత్మా గాంధీజీ గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన మనం,మనకంటూ సొంత రాజ్యాంగాన్ని నిర్మించుకున్నాం. ఆ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే భారత గణతంత్ర దినోత్సవం',మొదటిసారి ఈ రిపబ్లిక్ డే ను1950 జనవరి 26న నిర్వహించారు. అప్పటినుంచి ప్రతి ఏడాది వైభవంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం అని వ్యతపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్,ఎంపీటీసీ ఉమారాణి-బాలగౌడ్,గ్రామపంచాయితీ పాలకవర్గం,మాజీ ఎంపీటీసీ ఉల్లెంగెల నవ్య-నరేష్,కార్యదర్శి అశోక్ కుమార్,ఆశావర్కర్లు,అంగన్వాడీ ఉపాధ్యాయులు,ఉన్నత ప్రధానోపాధ్యాయులు ఉపా ద్యాయులు పాఠశాల విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

**కుడవెల్లి జాతర పనులను పరిశీలించిన.. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**..అనంతరం కుడవెల్లిలోని దక్షిణ కాశీగా పిలవబడే రామలింగేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి. జరగబోయే మాఘమాస జాతర పనులను పరిశీలించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

# గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన దుబ్బాక బ్లాక్ బి కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రము లో 75 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాని ఎగరవేసిన దుబ్బాక బ్లాక్ బి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గజబీంకార్ అశోక్, ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి బాలా గౌడ్, ట్రెజరీ ఇస్తారు చిన్న యాదగిరి, మహిళా అధ్యక్షురాలు కూతురు సుమలత,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమటం మల్లేశం, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు కూతురు చందు, భూంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఏనుగుర్తి గ్రామ అధ్యక్షుడు ఇస్తారి యాదగిరి, బొప్పాపూర్ గ్రామ అధ్యక్షుడు పర్స నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, బండారి బాబు గౌడ్, కడవెరుగు నాగరాజు,మమ్మద్ సాజిత్ , మల్లయ్య,తిప్పన బోయిన యిన స్వామి, తిప్పన బోయిన విజయ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఉత్తమ అవార్డును అందుకున్న సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ మరియు పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేయడం జరిగింది,ఈ సందర్భంగా శుక్రవారం నాడు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా గ్రామాల సర్పంచులకు, కార్యదర్శులకు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి,జిల్లా పంచాయతీరాజ్ అధికారి సురేష్ మోహన్, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి చేతులమీదుగా అవార్డులను, ఐఎస్ఓ ప్రశంసపత్రాలను అందించడం జరిగింది,ఈ సందర్భంగా రాయికోడ్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామం ఉత్తమ పంచాయతీగా ఎంపికవగా గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పాటిల్, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ మరియు ఉప సర్పంచ్ దుర్గయ్య అవార్డును,ప్రశంసపత్రాన్ని అందుకున్నారు.

# అలరించిన ప్రతిభ విద్యార్థుల వేషధారణ



జిన్నారం మేజర్ న్యూస్:గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రమైన జిన్నారంలో శుక్రవారం స్థానిక ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థి బృందం ప్రదర్శించిన జాతీయ నాయకుల వేషధారణ పలువురిని విశేషంగా అలరించింది. గణతంత్ర వేడుకల నేపథ్యంలో అంబేద్కర్, మహాత్మా గాంధీ, చాచా నెహ్రూ, భగత్ సింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ రాణి, చాకలి ఐలమ్మ, సరోజినీ నాయుడు, రైతు సైనికుల వేషధారణ లో విద్యార్థులు ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని జిన్నారంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్, సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నేత ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృఎష్ణ, ఎంపిటిసి కోరబోయిన లావణ్య నరేష్,ఎంపీడీవో రాములు, పలువురు నాయకులు అధికారులు, యువజన నేతలు విద్యార్థులను ప్రశంసించారు. అంతకుముందు ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ లో ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సృఎజనాత్మకతతో అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో నిర్వహించిన సంస్కృఎతిక కార్యక్రమాలు, జాతీయ నాయకుల వేషధారణతో కూడిన ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గణతంత్ర వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్రీడలు సాంస్కృఎతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, విజేతలుగా నిలిచిన వారికి ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ అంతిరెడ్డి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి నాయకులు మంద రమేష్ ,బ్రహ్మేంద్ర గౌడ్ శ్రీధర్, గొర్ల శ్రీనివాస్ యాదవ్, బండి శ్రీకాంత్ గౌడ్ నర్సింగ్ రావు, గాండ్ల శ్రీనివాస్, నాగులూరి నరసింహ, వడ్ల రామ్మూర్తి సంతోష్ కుమారి, సునీల్ కుమార్, మానస, కీర్తన, సౌమ్య, స్వర్ణ,మమత, దీపిక, సౌందర్య విద్యార్థుల బృఎందం పాల్గొన్నారు .

# ఘనంగా గణతంత్ర వేడుకలు



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక కుకునూరుపల్లి మండల కేంద్రాలలో తాసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల వద్ద వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో త్రివర్ల పతాకాన్ని ఎగురవేశారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించారు బందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించి బహుమతులను అందజేశారు అనంతరం విద్యార్థులకు పంపిణీ చేశారు.

# 75వ గణతంత్ర దినోత్సవం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



మొదటిపేజీ తరువాయి...

భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాధించడానికి, సామాజికంగా, ఆర్థికంగా అభివృా ఎద్ధి దిశలో పయనించేలా సమాజంలో అందరికీ సమన్యాయం చేకూరేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన రూపొందించిన భారత రాజ్యాంగం జనవరి 26,1950న అమల్లోకి వచ్చిన నాటి నుండి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా రాజ్యాంగ రచన చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి బ్యాఎందాన్ని స్మరించుకోవడం మన అందరి బాధ్యత. దేశ స్వాతంత్రం కోసం పోరాడి అసువులు బాసిన ఎందరో మహనీయులకు ఈ సందర్భంగా నివాళులర్పిస్తూ, వారి ఆశలు ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుదాం.

స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దేశం ప్రగతి పథంలో పయనించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అభివృాఎద్ధి సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నాయి.

ప్రజలకు సంక్షేమ పాలన అందించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వం ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ రాష్ట్రస్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడుతుంది.తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన మహాలక్ష్మి, రైతు భరోసా, గృాఎహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ ఆరు గ్యారంటీల అమలు కార్యాచరణకు ప్రభుత్వం కృాఎషి చేస్తుంది. ఆ దిశగా అడుగులు వేస్తుంది. అందులో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేసింది.ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది.ఈ పథకం జిల్లాలోని అన్ని పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో అమలు చేస్తున్నాం. జిల్లాలో ప్రతిరోజు సుమారు 51 వేల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. పథకం ప్రారంభం (9.12.2023) నాటి నుండి ఇప్పటివరకు జిల్లాలో సుమారు 24 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారు. జిల్లాలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మొత్తం ప్రయాణికుల్లో 57% మహిళా ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారు. ఇది మహిళా సాధికారితకు నిదర్శనంగా చెప్పవచ్చు.ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు,సేవలు అందించడం ప్రధాన ధ్యేయంగా, ఏ పేదవాడు డబ్బులేదన్న కారణంతో వైద్య మందక ప్రాణాలు పోగొట్టుకోకూడదని,ప్రస్తుత అవసరాలకు, పెరిగిన వైద్య ఖర్చులకు తగ్గట్టుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో అందిస్తున్న సేవలను మరింత విస్తృాఎత పరిచి , రాజీవ్ ఆరోగ్య శ్రీ లో అందుతున్న వైద్య సేవలు ఐదు లక్షల రూపాయల నుండి పది లక్షల రూపాయల వరకు పెంచి ఉచిత వైద్యం అందిస్తుంది. పేదల ఆరోగ్యరక్షణకు భరోసా కల్పించింది.మిగిలిన నాలుగు గ్యారంటీల అమలుకు గాను ప్రజలకు ఎవరికి ఏమి అవసరమో, ఆ అవసరాన్ని తీర్చడానికి గాను ప్రజా పాలన ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం అందరికీ తెలిసిందే. ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లాలో ప్రజల నుండి 3,91,565 దరఖాస్తులు వచ్చాయి. వాటన్నింటినీ ఆన్లైన్ చేయడం జరిగింది. వాటిని పూర్తిస్థాయిలో క్షేత్ర పరిధిలో పరిశీలించి అర్హులకు ఆయా పథకాలు అమలు చేసేలా ప్రభుత్వం కార్యాచరణకు కృాఎషి చేస్తుంది. మాదక ద్రవ్యాల నిర్మూలన విషయంలో ప్రభుత్వం అత్యంత కఠిన చర్యలు తీసుకుంటుంది.జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నాం. అందులో భాగంగా వైద్యం, విద్య, వసతి గృాఎహాలలో మౌలిక వసతుల కల్పన,మహిళా శిశు సంక్షేమం, త్రాగునీరు, పారిశుద్ధ్యం, పట్టణ సుందరీ కరణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం పై ప్రత్యేక దృాఎష్టి సారిస్తున్నాం.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా నిర్వహించుటలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన పోలీస్ అధికారులకు, జిల్లా అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా కృాఎతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ప్రజలను చైతన్య పరచడంలో సహకరించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు ఈ సందర్భంగా కృాఎతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే స్ఫూర్తితో రానున్న పార్లమెంట్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించుటకు సహకరించాలని కోరుతూ, జిల్లా అన్ని రంగాలలో అభివృాఎద్ధి పథంలో పయనించ

డానికి జిల్లాయంత్రాంగం అన్ని విధాల కృాఎషి చేస్తుంది. జిల్లాను ప్రగతి బాటలో నడిపేందుకు సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులకు, సిబ్బందికి, పాత్రికేయులకు, ప్రజలకు కృాఎతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అభివృాఎద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు చేరేలా నిబద్ధత,సమన్వయంతో పని చేద్దాం.జిల్లా అభివృాఎద్ధికి అందరూ పునరంకితం కావాలని కోరుతూ,గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మరొక్కసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా నియామకమైన మండల కేంద్రానికి చెందిన ఇస్కిల్లా పర్శరాములు కు రత్నాకర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,కాంగ్రెస్ నాయకులతో కలిసి నియామక పత్రం అందజేశారు.కార్యక్రమంలో పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కనగండ్ల జ్యోతి,ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్,నాయకులు లింగాల శ్రీనివాస్,మాంకాల ప్రవీన్,గూడెల్లి



శ్రీకాంత్,బోనగం రాజేశం,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య తదితరులు హజరయ్యారు.

## 75వ ఘనంగా గణ స్వతంత్ర దినోత్సవం

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీలోని కార్యాలయంలో రాఘవేంద్ర గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గడ్డి సప్న, తాసిల్దార్ కార్యాలయంలో విజయలక్ష్మి, తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో జయచంద్ర రెడ్డి, మండలంలోని నాగలపల్లి సర్పంచ్ భగవాన్ రెడ్డి , యావపూర్ సర్పంచ్ నర్సింహారెడ్డి , గుండెలపల్లి సర్పంచ్ శ్రీలత రాజారెడ్డి,పలు గ్రామాల సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృాఎష్ణారెడ్డి సహకార



సొసైటీ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, తో పాటు ఇదా రాజకీయ నాయకులు పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు,

## ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ చౌక్ వద్ద యూత్ సభ్యులు,అలాగే ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి మందిరం వద్ద సంఘం సభ్యులు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి,జాతీయజెండాను ఎగురవేసి,జాతీయగీతాన్ని అలపించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.



## గ్రామాల అభివృద్ధిలో...

### పరిశ్రమల సహకారం అభినందనీయం

### : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి...

పనులకు శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు.అనంతరం పటాన్చెరు నుండి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన శుభ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతన పరిశ్రమల ఏర్పాటు మూలంగా నూతన ఉద్యోగాలు ఏర్పడడంతో పాటు సమీప గ్రామాలలో స్థిర నివాసాలు ఏర్పరచుకుంటున్నారని తెలిపారు. ఇందుకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట



వేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృాఎద్ధికి న్యూ ల్యాండ్ పరిశ్రమ అందిస్తున్న సహకారం పట్ల ఆయన ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ చిట్ల సత్యనారాయణ, ఎంపీటీసీ భార్గవ్, న్యూ లాండ్ పరిశ్రమ ప్రతినిధులు డి వి రెడ్డి, రామకృాఎష్ణ, రవి, కృాఎష్ణ మోహన్, సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, మాజీ సర్పంచ్ ఆకుల నవీన్, గద్దె నరసింహ, ఉప సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

మొదటిపేజీ తరువాయి... అనంతరం జరిగిన సమావేశంలో సీఐ నయీముద్దీన్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అతిపెద్దదైన భారత రాజ్యాంగం జనవరి 26న గణతంత్ర రాజ్యాంగ అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ ముఖ్య సందర్భాన్ని జాతీయ పండుగ మనమందరం జరుపుకుంటున్నట్లు తెలిపారు. 75 ఏళ్లలో భారత్ ఎన్నో ఘనతలు సాధించిందని, ఆధునిక ప్రపంచానికి భారత్ ఒక దిక్సూచి అని ప్రశంసించారు. సంస్కృాఎతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశం అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఇష్టమైన రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్స్ స్మిత భోగరాజు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే లక్ష్యాల నిర్దేశించుకుని అందుకోసం కష్టపడాలని పిలుపునిచ్చారు. నవభారత నిర్మాతలు విద్యార్థులేనని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఆయా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సీఐ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ




కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డి.నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన గణతంత్ర దినోత్సవ వేడుకలు

## విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ మోహన్ రెడ్డి.



మేజర్ న్యూస్,నంగునూర్:-గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. నంగునూరులో మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో వేణుగోపాల్, రెవెన్యూ కార్యాలయం ఎదుట తహసిల్దార్ అనిల్ కుమార్, రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ ముందు ఎస్ ఐ మోహన్ రెడ్డి, సహకార సంఘం ఎదుట చైర్మన్ కోల రమేష్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం వద్ద పంచాయతీ సెక్రెటరీ చంద్రకళ, గాంధీ విగ్రహం వద్ద ఎంపిటిసి కోల సునీత మహేందర్ గౌడ్ లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ రాకేశ్, ఎంఆర్సి ఎదుట ఎంఈఓ దేశిరెడ్డి ,గ్రంథాలయం వద్ద లైబ్రరీన్ ఉమాపతి, ఆటో యూనియన్ వద్ద ఎస్ఐ మోహన్ రెడ్డి, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం ఆంజనేయులు, మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీల ముందు పంచాయతీ కార్యదర్శులు, వివిధ కుల సంఘాల వద్ద అధ్యక్షులు మూడు రంగుల జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు రహీం, కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరి, టిఆర్ఎస్ నాయకులు కోల మహేందర్ గౌడ్, చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కౌన్సిలర్ వి.చంద్ర రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి,కౌన్సిలర్లు వి.హన్మంత్ రెడ్డి,చందర్రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కి కృాఎషి చేసిన ఎందరో మహనీయులను స్మరిస్తూ వారు అందించిన రాజ్యాంగం స్పూర్తితో ప్రజలంతా నడుచుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిన ఘనత మన భారతదేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీహారిక రెడ్డి, గోపాలమ్మ, జయమ్మ , చంద్రయ్య , మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్ , నవీన్ ముదిరాజ్, శీను, జగన్, శివయ్య, కోప్షన్ సభ్యులు మునీర్ , స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,రాష్ట్ర కార్మిక నాయకులు వి.వర్రప్రసాద్ రెడ్డి, దిననాథ్, జె.జె సింగ్, సత్యనారాయణ, నవీన్ రెడ్డి , శ్రీనివాస్, శేఖర్, దిగంబర్ , వెంకట్, విక్కీ, శైలేష్ , నవీన్, ఆటో యూనియన్ నాయకులు,మా అంభి మహిళా సేవా సమితి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ మండల విద్యాధికారిగాడి అంజయ్యకు అవార్డు

## -సామాజిక సేవలకు ఉత్తమ గుర్తింపు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట, వుల్కల్, చౌటాకూర్ మండలాల విద్యాధికారి దండు అంజయ్య సామాజిక సేవలు, విద్యాశాఖ సేవలను గుర్తించి ఉత్తమ మండల విద్యాధికారిగా అవార్డును సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి,
జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గణతంత్ర్య దినోత్సవం వేడుకల్లో అందుకోన్నారు. 44 సార్లు రక్తదానం,
2009 నుండి 2024 వరకు సుమారు 5 మండలాలలో 800 మంది బాల కార్మికులను, బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించారు. విద్యాశాఖ కార్యక్రమంలో ఎఫ్.ఎల్.ఎన్, ఉన్నతి, ఉత్తమ పాఠశాలల పర్యవేక్షణకు గాను మండల విద్యాధికారి సేవలను గుర్తించి డి అంజయ్య ఉత్తమ మండల విద్యాధికారిగా అవార్డు అందిచారు. కలెక్టర్ వల్లూరి క్రాంతి గారికి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు గారికి డి.అంజయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మునిపల్లి, మేజర్ న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు మండల పరిధిలోని బుధేర, తాటిపల్లి గ్రామాల్లోని శివారులో గల ఎస్ వీ ఆర్, యునైటెడ్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తాటిపల్లి మల్లేశం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన జిన్నారం మాజీ జెడ్పిటిసి, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కొలన్ బాల్ రెడ్డి కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కి కృాఎషి చేసిన ఎందరో మహనీయులను స్మరిస్తూ వారు అందించిన రాజ్యాంగం స్పూర్తితో ప్రజలంతా నడుచుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు పలు వార్డులలో జాతీయ జెండాని ఆవిష్కరించారు. .ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిన ఘనత మన భారతదేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జగదేవపూర్, మేజర్ న్యూస్ : జగదేవపూర్ మండల మండల వ్యాప్తంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు గణతంత్ర వేడుకలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రావణ్ కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ చంద్రమోహన్ జెండా ఆవిష్కరించారు.అంతేకాకుండా బిజీ వెంకటాపూర్, మునిగడప, వట్టిపల్లి, చాట్లపల్లి, తీగుల్ నర్సాపూర్,తదితర గ్రామాల్లో జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా మహనీయులను స్మరించుకుని వారి అడుగు జాడలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజీ వెంకటాపూర్ సర్పంచ్ మంజులా రమేష్, ఉపసర్పంచ్ అరిగె శ్రీకాంత్, రాజు, అంజమ్మ, నర్సవ్వ, నవనీత, తదితరులు పాల్గొన్నారు

# 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో 12వ వార్డు నందు ఉషా కిరణ్ యూత్ వారు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. 12వ వార్డు ప్రజలందరికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉషాకిరణ్ యూత్ నాయకులు సురేష్, అనిల్, వినయ్,. వడ్ల సతీష్, శ్రీనివాస్, శివ, వెంకట్, నీలి వెంకటేశం మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ పాలకవర్గానికి ఘన సన్మానం



గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామ పంచాయితీ పాలకవర్గానికి శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా అలాగే పంచాయితీ పాలకవర్గానికి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి నిఖిల ఆధ్వర్యంలో వారిని శాలువలతో సన్మానించి, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి నిఖిల మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ కొల్చేల్మె స్వామి మరియు పాలకవర్గం ఈ 5 సంవత్సరాల పాలన కాలంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించారని కొనియాడారు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా గ్రామ సర్పంచ్ వెనకడుగు వేయకుండా సమస్యల పరిష్కారంలో ముందుకు సాగారన్నారు. 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గ్రామ పంచాయితీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ కొల్చేల్మె స్వామి మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాల పాలనలో తనకు సహకరించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సర్పంచుల పదవీకాలం ముగిసినా గాని అధికారం ఉన్నా లేకున్నా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృాషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చింతకింది స్వామి, వార్డు సభ్యులు జూకంటి రాములు, సందనవేని కనకరాజు, చెన్న నవీన్ గౌడ్, పిట్ల రాణి, భుమ్మల్లు అనిత, తిగుళ్ల లత, పెద్దమ్మతరి చంద్రకళ, డీలర్ సత్యనారాయణ, ఆశా వర్కర్ భాగ్య, అంగన్వాడీ టీచర్ ప్రశాంత, గ్రామ పంచాయితీ సిబ్బంది మైసని రాజు, పెద్దమ్మతరి కరుణాకర్, బండమీది శంకరయ్య, వుంటి కూర నాగరాజు, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మురిసిన మువ్వన్నెల జెండా..

## -ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు



చిన్నకోడూర్, మేజర్ న్యూస్ : భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగుర వేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో శ్రీనివాస్,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సుభాష్ గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారిణి సరిత,వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఏఎంసి చైర్ పర్సన్ కొండం వనిత, అల్లీపూర్ సొసైటీ వద్ద సొసైటీ చైర్మన్ బొడిగె సదానందం గౌడ్, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ కాముని ఉమేష్ చంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలన్నారు. అనంతరం దేశ స్వాతంత్ర్య సాధనకు ప్రాణాలర్పించిన నేతలకు ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థిని, విద్యార్థులు వేసిన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తెల్లాపూర్ పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ శ్రీమతి మల్లెపల్లి లలితా సోమిరెడ్డి మరియు వైస్ చైర్మన్ శ్రీ. . రాములు గౌడ్ జాతీయ నాయకులకు పూలమాల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీ. వి సమ్మయ్య గణతంత్ర వేడుకలో జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో గౌరవ వైస్ చైర్మన్ మరియు కౌన్సిల్ సభ్యులతో పారిశుద్ధ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి (8) కిషోర్, రామచంద్రయ్య, అమృాఎతమ్మ , పాండు, అనసుజా మరియు కుమార్ , పారిశుద్ధ్య కార్మికులు విజయ్ (డ్రైవర్) నాగరాజు (డ్రైవర్) వారికి సర్టిఫికెట్స్ , సన్మాన సత్కారం చేయుట జరిగింది. మరియు స్వచ్ఛ సర్వేక్షణ లో భాగంగా టాయిలెట్ క్యాంపెయిన్ ప్రోగ్రామ్ యందు డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలో ఉత్తమ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, గాయత్రి స్కూల్, జడ్పీహెచ్ఎస్ ఈదులునాగులపల్లి, కస్తూర్బా బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ వారికి జ్ఞాపిక మరియు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. వార్డు కౌన్సిలర్స్, కో- అప్షన్ సభ్యులు, అధికారులు మరియు సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాదయాత్రగా తిరుమలకి బయలుదేరిన బొల్లారం వాస్తవ్యులు



జిన్నారం మేజర్ న్యూస్:3వ సారి బొల్లారం పురపాలక సంఘం నుండి తిరుమల తిరుపతికి పాదయాత్రగా కాటారం చంద్ర శేఖర్ ఆద్వర్యంలో బొల్లారం వాస్తవ్యులు గురువారం పాదయాత్ర గా బయలుదేరి వెళ్లారు. ఏడు కొండల శ్రీ వెంకటేశ్వర దర్శనార్థం బొల్లారం పురపాలక సంఘం నుండి కాలినడకన బయల్దేరారు. ఈ కార్యక్రమంలో కాటారం శ్రీనివాస్, తరుణ్, నర్సింహా, సత్తయ్య, ధర్మారెడ్డి, రాములు , చక్రపాణి , వెంకటేష్ గౌడ్, వెంకటేష్, కుర్మయ్య 11మంది బొల్లారం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం,హనుమాన్ ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఈ గురువారం ఉదయం బయలుదేరారు.

# సదాశివపేట పట్టణంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పలు శాఖల అధికారులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో డిప్యూటీ తాసిల్దార్ వీరేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మ వైస్ చైర్మన్ చింతా గోపాల్ మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం ఇంద్రమోహన్ గౌడ్ చౌదరి ప్రకాష్ ఆకుల శివ ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను స్థానిక సీఐ నవీన్ కుమార్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఏఎస్ఐలు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీకి ముఖ్యమంత్రి చిత్ర పటం బహుకరణ



జగదేవపూర్,మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జగదేవపూర్ మండలంలోని వట్టిపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటం లేకపోవడం గమనించిన కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ రిజితా రాజేందర్ రెడ్డి కి అందించారు. వారితో పాటు ఉపసర్పంచ్ మునీర్, మరియు వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ గ్రేసీ బాయ్.. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా పోలీస్ స్టేషన్లో ఎస్సై బాలరాజ్.. పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో వెంకట్ రాములు.. లతోపాటు ఆయా ప్రధాన కూడలిలో కుల సంఘాల ఆధ్వర్యంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో తదితరులు జాతీయ జెండాలను ఎగరవేశారు.. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపిటిసిలు వీణ సుభాష్ గౌడ్.. బోస్ల దత్తు.. ఉప సర్పంచ్ దశరథ్..ఆయా పార్టీల నాయకులు ఆర్యన్ సంతోష్ కుమార్ సురేందర్ రెడ్డి.. నారాయణ.. లక్ష్మణ్.. పండరి.. తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల పతకాలు రెపరెపలాడాయి.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా ప్రతినిధులు, నాయకులు త్రివర్ణ పతాకాలను ఎగుర వేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రమెంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని సర్వసత్తాక సామ్యవాదలౌకిక గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించి నేటికీ సరిగ్గా 74ఏళ్ళుపూర్తి చేసుకొని 75లోకి అడుగు పెడుతున్నామని అన్నారు.గురువారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, మియాపూర్ సీఐ ప్రేమ్ కుమార్ రావులతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి డివిజన్ లో ...** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గచ్చిబౌలిలో ...** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు,వార్డ్ మెంబర్లు,ఏరియా కమిటీ మెంబర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**హఫీజ్ పేట్ లో..** హఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్ డివిజన్ లో ...** కొండాపూర్ డివిజన్ శ్రీరా నగర్ కాలనీలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మాదాపూర్ డివిజన్..** మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో




బీఆర్ఎస్ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**హఫీజ్పేట్ డివిజన్ ..** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పేట్ , ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ,గంగారాం విలేజ్ ,సాయి నగర్ కాలనీల లో 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగికస్తుంది

## ఎమ్మెల్యే వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించి, జీవితాన్ని ధారపోశారని, అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బీరప్ప నగర్, ప్రసూన నగర్ సంక్షేమ సంఘాలు, శ్రీ సాయి లారీ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ రెండు వందల ఏండ్ల బ్రిటిష్ రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దుచేసి మన దేశ ప్రజల హక్కుల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా నిర్వహించు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల లింగం, నాగేష్, రాము, జనరల్ సెక్రెటరీ పెద్ది మల్లేష్, కోశాధికారి మురళి గౌడ్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృా ఎష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ తిరుపతి, సభ్యులు కోటేశ్వరరావు వెంకట్ పద్మజా రెడ్డి, ప్రసూన నగర్ సంక్షేమ సంఘం చీఫ్ అడ్వైజర్ కే.నాగేంద్ర బాబు, అధ్యక్షులు ఆర్. సుబ్బారావు, సెక్రటరీ గోపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రమేష్, కోదండరామ దేవాలయ అధ్యక్షుడు ఎం. రాంచందర్, ప్రధాన కార్యదర్శి రామబ్రహ్మం, సీనియర్ సిటిజన్స్ సంగం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, సెక్రటరీ ఎస్. నాగేశ్వరరావు, అధ్యక్షులు సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గన్ ఫౌండ్రీలో వాడవాడలా ఎగిన మువ్వన్నెల జెండా

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశంలోని అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించిందని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని , గన్ ఫౌండ్రీ డివిజన్లోని వాడవాడలా బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్వ ఓం ప్రకాష్ తో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. బస్తీలలోని పలు సంఘాలు, కమిటీలు కార్పొరేటర్ ను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ప్రతిబస్తీ భారత్ మాతాకీ జై... జై బోలో భారత్ మాతాకీ.. అనే నినాదాలతో మిన్నంటాయి. చిన్న, పెద్ద, ముసలి ,ముతక అనే తేడా లేకుండా జెండా ఎగిరే ప్రతి చోటా.. గుమికూడి గుండెల నిండా మువ్వన్నెల పథకాన్ని రెపరెపలాడించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దేశంలో భిన్న మతాలు ,భిన్న సంస్కృాతులు ఉన్న, మనదంతా ఒకే జాతి, ఒకే మతం అని వెల్లడించారు. అది పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్, ప్రపంచ దేశాలకు దిక్సూచిలా మారిందని చెప్పారు. డివిజన్లో పార్టీలకు అతీతంగా ప్రజలు పోటీలు పడి జాతీయ జెండాను గౌరవించుకోవడం



మన దేశానికి ఉన్న గొప్పతనం అని వెలుగెత్తి చాటారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ కర్తలను స్మరించుకుందాం

## దేశ అభ్యున్నతికి కృషి చేద్దాం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం అయిన భారత దేశ రాజ్యాంగ కర్తలను స్మరించుకోవడంతో పాటు దేశ అభ్యున్నతి కోసం యువత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి, గడ్డిఅన్నారం డివిజన్లతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని కాపాడాలని, రాజ్యాంగంలో ఉన్న నియమ నిబంధనలతో మన జీవితాన్ని కొనసాగించాలని కోరారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ మహనీయుడికి ప్రతి ఒక్కరు రుణపడి ఉంటారని రాజ్యాంగాన్ని గౌరవించడంతో పాటు రాజ్యాంగానికి అనుగుణంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, బద్దుల వేణుయాదవ్, జయపాల్‌రెడ్డి పంజాల, పన్యాల జైపాల్‌రెడ్డి, సోలిపురం వెంకట్‌రాంరెడ్డి, అరుణ్, శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన త్యాగమూర్తులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం - నవీన్ యాదవ్



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. బానిస బతుకుల్లోంచి ప్రజలకు విముక్తి కల్పించాడిని తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా భారత దేశానికి స్వాతంత్ర సాధించిన త్యాగమూర్తులను, పోరాట యోధులను స్మరించుకోవడం తమ కనీస కర్తవ్యం అని కాంగ్రేస్ నాయకులు, నవయువ నిర్మాణ్ వ్యవస్థాపక అధ్యక్ష్యులు వి.నవీన్ యాదవ్ ఉద్ఘాటించారు. 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలోని సుల్తాన్‌నగర్‌లో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నవీన్ యాదవ్ ముఖ్యఅతిధిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో నేతలు జావిద్, ఇమ్రాన్, అహ్మద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్. గణతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలోని హెచ్‌ఎఫ్‌నగర్ ఫేజ్ –2 బస్తీ పార్టీ అధ్యక్ష్యులు షేక్ అబ్దుల్ ఘని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ముఖ్యఅతాధిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఘని గోపీనాథ్‌ను ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రహూఫ్, మోయిజ్, సికెందర్, సలీం, ఖరీం, మనావర్, అహ్మద్, ఆలం తదితరులు పాల్గొన్నారు.
ఫోటో 26 ఆర్‌ఎన్ 3 పేరుతో ఉంది .

# రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు

## కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని, అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 6వ డివిజన్ అంగన్వాడి స్కూల్లో స్థానిక కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహానీయులు డా. బీ ఆర్ అంబెద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కృషి చేసిన ఎందరో మహానీయులను స్మరిస్తూ, వారు అందించిన రాజ్యాంగ స్పూర్తితో ప్రజలంతా నడుచుకోవాలన్నారు. అనంతరం ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, మహిళా నాయకులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ భవిష్యత్తుకు అంబేద్కర్ రాజ్యాంగమే మూలాధారం : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : భారతదేశ భవిష్యత్తుకు రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమే మూలాధారం అని, ఈ రాజ్యాంగం అమలు వల్ల ప్రజలు స్వేచ్ఛా, సమానత్వ, స్వతంత్రాలతో, రాజ్యాంగ హక్కులతో జీవిస్తున్నారని, దీనికి ప్రధాన స్ఫూర్తి బాబాసాహెబ్ చేసిన తీవ్ర కృషియేనని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల 132 డివిజన్ లోని వినాయక నగర్ లో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిపాలి : కార్పొరేటర్లు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భవిష్యత్ తరాల కోసం, బడుగు జీవుల రక్షణ కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరపాలని కార్పొరేటర్ రాఘవేంద్ర రావు పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలో 191 ఎన్టీఆర్ నగర్ లో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలో కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్ర రావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యులన్నారు. ఆయన భారతదేశ పునర్నిర్మాణ దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల, యువ నాయకులు స్థానిక నాయకులు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమరులను స్మరించుకుందాం - దేశాన్ని గొప్పగా మార్చే విలువలను నేర్చుకుందాం

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటు మన దేశాన్ని గొప్పగా మార్చే విలువలను నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగన్నాదం పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవాంచ మురళిచారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస్చారి, మహిళా కార్యదర్శి బాణాల ఇందిర, చింతలపాడు నరహరిచారి తదితరులు పాల్గొన్నారు.



# సాయిగార్డెన్స్ కాలనీలో ఘనంగా గణతంత్ర వేడుకలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాయిగార్డెన్స్ కాలనీలో కాలనీ వాసులు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి కాలనీ వాసులకు మిఠాయిలు పంపిణీ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం, దేశ అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన జాతి నాయకుల స్పూర్తితో నేటి యువత దేశ అభ్యున్నతి కోసం ముందుకససాగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కాలనీ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య, కాలనీ అధ్యక్షులు గన్న, వెంకటేష్, సునీత, శిరీష, వాణి, సతీష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలు

### పలు బస్తీలలో జాతీయ జెండాకు వందనం సమర్పించిన కార్పొరేటర్ సీఎన్.రెడ్డి



రహ్మత్నగర్ , మేజర్ న్యూస్. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని బస్తీలు, పాఠశాలలు త్రివర్ణ పతకాలతో రెపరెపలాడాయి. రాజీవ్గాంధీనగర్, ఇంధిరానగర్ ఫేజ్ 2, అంజయ్యనగర్, ఎస్పీఆర్హిల్స్, రహ్మత్నగర్, కార్మికనగర్ బస్తీలలో ఏఐసీసి కోఆర్డీనేటర్ నుమాన్ మహ్మద్ తో కలిసి స్థానిక కార్పొరటేర్ సీఎన్.రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఆరోగ్యనగర్లోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కలిసి సీఎన్.రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకొని వారికి పండ్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెంట్రింగ్ అసోసియోషన్ వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



రహ్మత్నగర్ , మేజర్ న్యూస్. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియోషన్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన జాతీయ జెండాను స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్రం కోసం మన పోరాట యోధులు అందించిన సేవలను గుర్తు చేసుకొని వారిక జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియోషన్ అధ్యక్ష్యులు అహ్మద్, కమిటీ సభ్యులు విట్టల్, ముజీబ్, యాదగిరి, ఫారుఖ్, రహీం, రాజు గౌడ్, రమేష్ నాయక్, తుకారాం, బీమయ్య , కాంగ్రెస్ నేతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వివిధ సంఘాల నాయకులతో కలిసి 75వ గణతంత్ర వేడుకలలో పలు పంచుకున్న బహుజన సమాజ్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు దోరపల్లి రమేష్ . కార్యక్రమం లో పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమర్ ,కోశాధికారి రఘునాథ్, బంజారాహిల్స్ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణుమూర్తి, కార్యదర్శి బైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
**సోమాజిగూడ/మేజర్ న్యూస్:**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా తమ ఇంటి పై శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించిన అంబరపేట సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు

# కొల్గూర్‌లో హత్యకు గురైన వివాహిత

- హత్య చేసి నగలు దోచుకెళ్లిన దుండగులు
- సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు

గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ మండలంలోని కొల్గూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారుజామున మహిళను హత్య చేశారు. ఈ ఘటనకు సంబంధించిన విషయం తెలిసిన వెంటనే పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ హుటాహుటిన కొల్గూర్ గ్రామంలోని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటన గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగిందని కేసును అన్ని కోణాలలో పరిశోధన చేసి త్వరగా ఛేదించాలని గజ్వేల్ ఏసిపి రమేష్, గజ్వేల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డికి సూచించినట్లు తెలిపారు. అనంతరం ఈ సంఘటనపై పోలీస్ కమిషనర్ అడిషనల్ డీసీపీ అండె శ్రీనివాసరావులు మాట్లాడుతూ మృతురాలు కొల్గూర్ గ్రామానికి చెందిన చెన్న శ్యామల (55), భర్త శ్రీనివాస్ గా గుర్తించారు. ఈరోజు ఉదయం అందాజ 5 నుండి 5 : 30 గంటల సమయంలో బెడ్ రూమ్ లో నుండి లేచి కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇంటి ఆవరణలో ఉన్న వాష్ రూమ్ వెళ్లిందని అదే సమయంలో గుర్తు తెలియని ఒక ఆగంతకుడు ముసుగు వేసుకుని ఇంట్లోకి వచ్చి ఆమె భర్త బెడ్ రూమ్ లో పడుకున్నది గమనించి బెడ్ రూమ్ కు గొళ్ళెం పెట్టి ఆమె బాత్రూం నుండి తిరిగి బయటకు వచ్చే సమయంలో గుర్తు తెలియని ఒక ఆగంతకుడు ఆమెను గట్టిగా పట్టుకుని దిండుతో ముఖంపై వత్తగా స్పృహ తప్పిందన్నారు. అదే సమయంలో ఆమె మెడలో ఉన్న మూడు తులాల



బంగారు పుస్తెలతాడు, అర తులం చెవి కమ్మలు తీసుకొని ఇంట్లో నుండి పారిపోయాడని తెలిపారు. పది పదిహేను నిమిషాల తర్వాత మెల్లగా స్పృహలోకి వచ్చిన మృతురాలు అతికష్టం మీద వెళ్లి బెడ్ రూమ్ గొళ్ళెం తీసి జరిగిన సంఘటన గురించి భర్తకు మరియు చుట్టుపక్కల వారికి తెలిపిందన్నారు. ఆ తరువాత గంట వరకు బాగానే ఉన్న ఆమె అస్వస్థతకు గురవడంతో ప్రథమ చికిత్స గురించి ఆమెను తొలుత గజ్వేల్ పట్టణంలోని డాక్టర్ లింగం దగ్గరికి తీసుకొని వెళ్లగా ప్రథమ చికిత్స చేసి సీరియస్ గా ఉందని తదుపరి చికిత్స గురించి రిఫర్ చేయగా వేరే హాస్పటల్ కి వెళ్లి చూపించగా అప్పటికే చనిపోయిందన్నారు. ఈ సంఘటనపై డాగ్ స్క్వాడ్ ను పిలిపించడం జరిగిందని, అక్కడ ఉన్న అన్ని ఆధారాలను సేకరించి త్వరితగతిన కేసును పరిష్కరించి నిందితులను అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

# తాహసిల్దార్ అంథోనికి ఉత్తమ అవార్డు



అందోల్ మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆందోల్ తాసిల్దార్ అంథోనికి ఉత్తమ అవార్డును ప్రధానం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ వెల్లూరి క్రాంతి తాసిల్దార్ కు ఉత్తమ సేవా అవార్డును ప్రధానం చేశారు. దీంతో ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో చేసిన సేవలను గుర్తించి, తనకు ఉత్తమ అవార్డును అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు 300 లంచ్ బాక్సులు పంపిణీ



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా 300మంది విద్యార్థులకు లంచ్ బాక్స్ లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగీలాల్ విద్యార్థులకు తన సొంత నిధులతో పంపిణీ చేశారు విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అధికారులు ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా అధికారులు, ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పిలుపు నిచ్చారు.శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరేలా నిబద్ధతతో కృషి చేయాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్,చాక్లెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు



కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి, జిల్లా అధికారులు, ఉద్యోగులు ,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధులకు వందనం, అభివందనం

- ప్రజలందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.
- బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం.
- దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి.

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: మాతృభూమి కోసం.తమ ధన, మాన ప్రాణాలను. త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు.వందనం. అభివందనం. పాదాభివందనం. త్యాగధనులను స్మరించుకుంటూ.ప్రజలందరికీ 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. శుభాకాంక్షలు. తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 26న, భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని చాలా వైభవంగా, ఉత్సాహంతో జరుపుకుంటున్నాం. ఈ సంవత్సరం దేశం తన 75వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నమన్నారు. 1950లో జనవరి 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందడాన్ని సూచిస్తుంది. భారతదేశం 1947లో వలస పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, జనవరి 26. 1950 వరకు భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు. దీని తరువాత, భారతదేశం తన స్వంత రాజ్యాంగం కలిగిన ఒక సార్వభౌమ రాజ్యంగా అవతరించింది. అప్పటి నుంచి ఒక ప్రజాపరిపాలన వ్యవస్థ కలిగిన గణతంత్ర దేశంగా భారతదేశం తనని తాను ప్రకటించుకుంది. మన దేశాన్ని అత్యుత్తమంగా మారుద్దాం. శాంతికి, దయకు మారుపేరుగా నిలువుదాం. నేటి మన స్వాతంత్ర్య సంబరం. ఎందరో సమరయోధుల త్యాగ ఫలం.భరతమాత దాస్యశృంఖలాలకు విమోచనం శుభదినం. భారతీయతను బాధ్యతగా ఇచ్చింది నిన్నటితరం. భారతీయతను బలంగా మార్చుకుంది నేటి తరం. భారతీయతని సందేశంగా పంపుదాం మనం. తరం తరం. అమరం మన స్వాతంత్ర్య సమరయోధుల జీవితం. శాశ్వతం మువ్వన్నెల పతాకం. చరితార్థం మాన భారతావని భవితవ్యం. వందేమాతరం.వందే మాతరం.



భారతీయతే మా నినాదం! అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.తెలియజేశారు. ముందుగా మున్సిపాలిటీలో తెలంగాణా తల్లి విగ్రహము వద్ద మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహం వద్ద బి ఆర్ ఎస్ క్యాంప్ కార్యాలయం ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. ఈ చైర్ పర్సన్ గన్నే వనిత భూంరెడ్డి వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కోఆప్షన్ వివిధ నామినేటెడ్ చైర్మన్లు వైస్ చైర్మన్ లు వార్డు కమిటి అధ్యక్షులు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో

## పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవ దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.